కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
బుధవారం 28, జూన్ 2023 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### ఆర్టీసీ సామూహిక మెగా రక్తదానం

# సక్సెస్..

- ఒకరి రక్తదానం-ముగ్గురికి ప్రాణదానం
- రక్తదాతలు అందరూ ప్రాణదాతలే
- రక్తదానం చేద్దాం తోటి వారి ప్రాణాలు కాపాడుదాం
- ఖమ్మంలో సామూహిక మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన
- ఆర్టీసీ ఆర్ఎం.ప్రభులత

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సమాజంలోని అన్ని దానాల్లో ఉత్తమమైన దానం రక్తదానం మాత్రమే అని, ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అవుతుందని,రక్తదాతలు అందరూ ప్రాణదాతలే నని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ శ్రీమతి ఎం.ఈ.ప్రభులత పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ పిలుపు మేరకు ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్త రక్తదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం లోని ఆర్టీసీ నూతన ప్రయాణ ప్రాంగణం సమావేశ మందిరంలో ఖమ్మం డిపో మేనేజర్ శ్రీ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ డిపో మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య ల ఆధ్వర్యంలో ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ శ్రీ ఎ.వి.గిరిసింహారావు పర్యవేక్షణలో,ఖమ్మం ప్రభుత్వ వైద్య శాల డాక్టర్లు,సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన సామూహిక మెగా రక్తదాన శిబిరాన్ని ఆర్టీసీ ఖమ్మం రీజనల్ మేనేజర్ శ్రీమతి ఎం.ఈ.ప్రభులత ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మిగతా 2లో..

### మాట తప్పిన బీఆర్ఎస్‌కు

# ఓటమి ఖాయం



- దళితబంధులో 30శాతం కమీషన్లు..
- దళిత సీఎం అంటూ మోసం..
- దళితుల మూడెకరాల పంపిణీ పేరుతో దగా
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్
- రాఘవాపురంలో భట్టి విక్రమార్కకు అపూర్వ స్వాగతం
- మాజీ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి ఆధ్వర్యంలో భారీగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**పాదయాత్ర నుండి, కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు కోదాడ నియోజకవర్గం రాఘవపురం గ్రామ శివారులో మాజీ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు. రాఘవపురం క్రాస్ రోడ్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రజా పార్టీ అధ్యక్షులు గద్దర్, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న, కోదాడ, హుజూర్ నగర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, లక్ష్యాలు నెరవేరకుండా అడ్డుగా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో వేద్దామన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడం కాంగ్రెస్తోనే సాధ్యమని తెలిపారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 4కోట్ల మంది జీవితాలు మారలే కానీ కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల జీవితాలు బాగుపడ్డాయి. ప్రజల సంపదలను దోపిడీ చేసి బాగుపడ్డ బిఆర్ఎస్ పాలకులు మాత్రమే అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రశ్నిస్తున్న అధికారులను వేధిస్తున్న కేసీఆర్ సర్కార్. బదిలీలు, సస్పెన్షన్ పేరిట ఉద్యోగులను వేధిస్తు న్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో షాక్ తప్పదని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్న సీఎం కేసీఆర్ ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చివేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు దళిత గిరిజనుల వ్యతిరేకి కెసిఆర్, దళితున్ని సీఎం మిగతా 2లో..

### యావత్ తెలంగాణ భట్టి పాదయాత్ర

# వైపే చూస్తోంది

- రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారం
- చింతకాని మండలం వందనం బహిరంగ సభలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని
- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

యావత్ తెలంగాణ భట్టి పాదయాత్ర వైపే చూస్తోందనీ, రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం అని అమ్మ ఫౌరులు చైర్మన్ మల్లు నందిని జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రజల్లో మార్పు సుస్పష్టంగా కనిపిస్తుందని అందుకు నిదర్శనమే వందనంలో భాషా ఆధ్వర్యంలో చేరికలు అని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. ప్రజల కోసమే భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారని ఆమె తెలిపారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామంలో మంగళవారం పలు బీఆర్ఎస్ కుటుంబాలు మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి మల్లు నందిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాడు రాజన్న రాష్ట్రం మొత్తం తిరిగి ప్రజల బాధలు తెలుసుకొని వారికి ఏమి కావాలో అవి ఇచ్చారు అలాగే భట్టి కూడా పేదల కష్టాలు మిగతా 2లో..



### బీజేపీకి దమ్ముంటే

# ఒక్క బ్రిడ్జి కట్టాలి

### సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సవాల్

**కొమురం భీం జిల్లా బ్యూరో, కెరటం న్యూస్**

కొమురంభీం జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం,చింతల మానేపల్లి మండలంలోని బి.ఆర్.ఎస్. కార్యకర్తల సమావేశంలో శాసనసభ్యులు కోనేరు కోనప్ప మాట్లాడుతూ.. ఆహేరి, గూడెం మధ్యలో ప్రాణహిత నది పై బ్రిడ్జి కట్టించిన ఈ బ్రిడ్జి కావడంతో రెండు ప్రాంతాల మధ్య రాకపోకలు పెరిగాయి, వర్తక వ్యాపారాలు పెరిగాయి, చింతలమానేపల్లి మండలం లోని భూములకు విలువొచ్చింది. అంతే కాదు. 75కోట్లతో ఈ నెల 30న ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయం తో బ్రిడ్జి మంజూరు చేయిస్తాను. దింతో మహారాష్ట్ర మరియు మన ప్రాంతాలలో రాకపోకలు పెరిగి, వర్తక, వాణిజ్య, వ్యాపారాలు పెరుగుతాయి, మీ పిల్లలకు మంచి జరుగుతుంది. అని అన్నారు. చింతల మానేపల్లి మండలం లో రెండు రోడ్లు వేయాలి, మానేపల్లి నుండి గంగాపూర్ వరకు ఒక రోడ్డు, కర్జెల్లి నుండి ముంజం పల్లి వరకు ఒకరోడ్డు, మిగతా 2లో..



## మాట తప్పిన బీఆర్ఎస్‌కు
# ఓటమి ఖాయం





(మొదటిపేజీ తరువాయి..)

చేస్తానని దగా చేసిన కేసీఆర్ ను దళితులు క్షమించరని అన్నారు. మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసిన కేసీఆర్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. మూడు ఎకరాల భూమి ఇవ్వకపోగా గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములను బలవంతంగా గుంజుకుంటున్న కేసీఆర్ సర్కార్ కు ఓటమి తపగపదని విమర్శించారు. దళిత బంధు పథకంలో 30 శాతం కమిషన్ తీసుకుంటున్న సిగ్గుమాలిన పాలకులు అని ద్విజ. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,భ దళిత బంధులో లంచం తీసుకుంటున్న పాలకులను ప్రజలు, ఈ ప్రకృతి క్షమించదు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన కౌలు రైతు చట్టాన్ని తుంగలో తొక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కౌలు రైతులకు రైతుబంధు ఇస్తాం. రైతులకు ఇచ్చే రాయితీలు అన్ని కౌలు రైతులకు ఇస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్రంలోని మానవ వరులను అభివృద్ధి చేయడం బాధ్యతని భావిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియం లో నిర్బంధ విద్యను అందిస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ తెలుస్తుందని జోస్యం చెప్పారు.

## యావత్ తెలంగాణ భట్టి పాదయాత్ర
# వైపే చూస్తోంది

(మొదటిపేజీ తరువాయి..)

తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రజలు కోసమే ఎంత కష్టమైనా, కాళ్ళకు బొబ్బలు ఎక్కినా కూడా భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ను, కేంద్రంలో బీజేపీ నీ ఇంటికి పంపాలనీ, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని అన్నారు. మహిళలకు గ్యాస్ ధర తగ్గాలి అన్నా, రైతులకు రుణమాఫీ కావాలి అన్నా యువతకు ఉద్యోగాలు కావాలి అన్నా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసింది అంటే భట్టి విక్రమార్క మాత్రమే నన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం భట్టి వైపు చూస్తోందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తీసుకొచ్చే సత్తా భట్టి కే ఉన్నదనీ, రాష్ట్రం యావత్తూ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వైపు చూస్తోందన్నారు. అందుకు మధిర ప్రజానీకం మొత్తం ఆయన చేస్తున్న పాదయాత్ర ముగింపు సభ కు భారీగా కదలిరావాలని కోరారు. భట్టి పాదయాత్ర తోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని రాష్ట్రం మొత్తం మారుమోగుతోంది అందుకు అనుగుణంగానే పార్టీలో భారీ చేరికలు జరుగుతున్నాయన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రాబల్యం పెరిగిందన్నారు. భట్టి పాదయాత్ర కు ముందు తరువాత అనేలా ఉన్నదన్నారు. నాడు మంత్రి పదవి రాలేదు అని తెలంగాణ ఉద్యమం కెసిఆర్ కి గుర్తుకు వచ్చిందన్నారు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ లో పార్టీ విలీనం చేస్తా అన్నాడు,దళిత ముఖ్యమంత్రి అన్నాడు కానీ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ను కాదని ప్రజలు కెసిఆర్ ను నమ్మి మోస పోయారని గుర్తు చేశారు. దళితులు రాష్ట్రం పాలించలేరని కెసిఆరే ముఖ్యమంత్రి అయ్యాడని విమర్శించారు. కెసిఆర్ హామీలు అన్ని విస్మరించాడు.. కెసిఆర్ కుంట నక్క మాదిరి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. 5లక్షల కోట్ల అప్పు చేశాడు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికే వారి సమస్యలు తెలుసుకొని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏమి చేయాలి అనే దానికి భట్టి పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 వందలకు గ్యాస్ ఇస్తాం రైతులకు 2 లక్షల రుణమాఫీ ,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు,పేదలకు ఇండ్లు, వడ్డీ లేని రుణాలు,9 రకాల సరుకులు ఇస్తామన్నారు. అభివృద్ధి చేయాలి అంటే కాంగ్రెస్ మాత్రమే సాధ్యమన్నారు. ఈ వందనం లో అభివృద్ధి కూడా కాంగ్రెస్ వలనే భట్టి విక్రమార్క వలనే జరిగిందన్నారు. చాలా మంది నాయకుల వలన సాధ్యం కానీ వందనం కొదుమురు లిఫ్ట్ భట్టి తెచ్చారు.. ఎక్కడో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీళ్ళు లిఫ్ట్ ద్వారా పొలాల్లో పాటించిన ఘనత భట్టి దే నని గుర్తుచేశారు. భట్టి పాదయాత్ర ముగింపు బహిరంగ సభకు వందనం గ్రామం నుండి భారీగా కదలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున. కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, బాషా పాశం సంజీవ రెడ్డి, ఆవుల ఐతం రాజు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సామూహిక మెగా రక్తదానం
# సక్సెస్..

(మొదటిపేజీ తరువాయి..)

ఆర్ఎం ప్రభులత మాట్లాడుతూ, సమాజం లో చాలా మంది వ్యక్తులు,సంస్థలు రకరకాల దానాలు చేస్తూ ఉంటారన్నారు.అయితే ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై,ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి మనిషిని కాపాడేందుకు అవసరమైన రక్తాన్ని దానం చేయడం అన్నిటికంటే మించిన దానమని పేర్కొన్నారు.ప్రతి మనిషి శరీరం ఒక కర్మాగారంలాగా రక్తాన్ని తయారు చేస్తున్నందు కు గర్వించాలన్నారు.మంచి కార్యక్రమంలో భాగస్వాములైన ఆర్టీసీ లోని పలు విభాగాల ఉద్యోగులు,ఆటో డ్రైవర్లు,అద్దె బస్సు యజమా నులు, డ్రైవర్లు,కళాశాల విద్యార్థులు మరియు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులందరినీ ఆమె అభినం దించారు. ఆర్టీసీ ఎండి పిలుపు మేరకు సామా జిక బాధ్యతా కార్యక్రమ మైన రక్తదాన శిబిరాల్లో పాల్గొనడానికి ప్రతి ఇంటికి ఒకరు సిద్ధం కావాలని ఆర్.ఎం పిలుపుని చ్చారు. ఆర్టీసీ ఖమ్మం రీజియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వి. గిరిసింహారావు ప్రసంగి స్తూ, రక్తదానం యొక్క ఆవశ్యకతను గుర్తించిన ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన మెగా రక్తదాన కార్య క్రమం అందరి సహకారంతో ఖమ్మంలో జయ ప్రదంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపం చంలోని ఏ ప్రయోగశాల లోనూ కృత్రిమంగా రక్తం తయారు చేసే పరిస్థితులు లేవని, ప్రమా దాల్లో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మన తోటి వారికి గర్భిణీ స్త్రీలకు అవసరమైన రక్తాన్ని రక్తదాతల నుండే సేకరించడం జరుగుతుందన్నారు.రక్తదాతలు ఇచ్చిన రక్తం నుండి మొత్తం నాలుగు తరగతులుగా విభజించబడి ప్లేట్లెట్స్, ప్లాస్మా , హిమోగ్లోబిన్ గాను ఉప యోగపడుతుందన్నారు.అందువలన రక్తదాతలు అందరూ ప్రాణదాతలే అని పేర్కొన్నారు.ప్రతి ఆరోగ్యవంతమైన మనిషి మూడు నెలలకు ఒకసారి విరివిగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలన్నారు.రక్తదానం చేయటం ద్వారా మానసిక సంతోషం ఉంటుందని ఉత్సాహంగా, ఉల్లా సంగా ఉంటారని ఎటువంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.సామాజిక బాధ్యతా కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు ఆర్టీసీ ఉద్యోగులందరూ గర్వించాలని అన్నారు. ఆర్టీసీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామూహిక మెగా రక్తదాన శిబిరంలో 63 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా (యుబిఐ),హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు వారి సౌజన్యంతో పండ్లు,పండ్ల రసాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్,ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు శ్రీ బాలు,మహమ్మద్ ఫసీలు,స్టాఫ్ నర్సులు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ వి.సతీష్,హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్స్,బస్ స్టేషన్ మేనేజర్ ఆర్.రఘుబాబు,ఉద్యోగుల సంక్షేమ మండలి సభ్యులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు,ఆర్టీసీ ఉద్యోగులు అనిత,అయోధ్య, మాధవ రావు, పర్వీనా, రంజాన్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి దమ్ముంటే
# ఒక్క బ్రిడ్జి కట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఇందులో ఒక రోడ్డు నేను వేస్తాను దమ్ముంటే మీరు ఒక రోడ్డు వేయండి చూస్తానని సవాలు విసిరారు. “ఒక కోటి డెబ్భై లక్షలతో బుద్ధుని విగ్రహాము సిర్పూర్ లోని నాగమ్మ చెరువు లో ప్రతిష్టపించి ఆవిష్కరణ చేశాను. దింతోనే నా బాధ్యత తిరిపోలేదు. హైదరాబాద్ ట్యాంక్ బాండ్ లోని బుద్ధా విగ్రహం లా, సిర్పూర్ లోని నాగమ్మ చెరువును కూడా మినీ ట్యాంక్ బాండ్ చేస్తాననీ దానికి కావలసిన అన్ని వసతులు కల్పించి, దాన్ని గొప్ప పర్యాటక కేంద్రంగా తయారు చేస్తాను. ఎందుకంటే బుద్ధుని ఆశీస్సులతో నేను ఇంతటి కార్యం చేశాను, ఆ పరమాత్ముని దీవెనలతోనే ఇంకా అభివృద్ధి చేస్తాను అని అన్నారు. బుద్ధుని ఆశీర్వాదం తో మునుముందు కూడా విజయం సాధిస్తాను. సిర్పూర్ లోని నాగమ్మ చెరువు లోని బుద్ధ విగ్రహన్ని అనేక రాష్ట్రాలు హర్షించే విదంగా చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ డుబ్బుల నాన్నయ్య, బీ.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు డుబ్బుల వెంకన్న మరియు బ.ఆర్.ఎస్ నాయకులు, బింకరి నారాయణ,రంగయ్య,డుబ్బుల రాజన్న, శేఖర్ మరియు ఆయా గ్రామాలలోని సర్పంచ్ లు , ఉపసర్పంచ్ లు , ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు. వివిధ గ్రామాలలోని ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆక్రమణ తొలగించాలని మేయర్‌కు వినతి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ : స్థానిక ఖమ్మం నగరంలోని 42వ డివిజన్లో బి కే బజార్ లో మంచినీళ్ళ బావి సుమారు 100 సంవత్సరాల నుండి ఉండేది. దాని చుట్టుపక్కల ఎస్సీ కమ్యూనిటీ కుటుంబాలు మొత్తం ఆ బావిలోని నీరు వాడుకొని నివసించేవారు. గత ఆరు సంవత్సరాల క్రితం బావిని పుడ్చేవేసి అట్టి స్థలంలో కమిటీ హాల్ కొరకు మునిసిపాలిటీలో పది 10 లక్షలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నుండి మంజూరు చేసి టెండర్ ని పిలవడం జరిగింది. అనివార్య కారణా ల వలన కాంట్రాక్టర్ కమిటీ హాల్ను నిర్మించలేకపోయారు. అట్టి స్థలంలో స్థాని క కార్పొరేటర్ అయిన శ్రీమతి వాకలపాటి విజయనిర్మల తన లెటర్ ప్యాడ్ మీద రాసి మేయర్ గారి అనుమతి కొరకు పంపారు. దానిని మేయర్ పరిశీలిం చి సానుకూలంగా స్పందించారు. ఈలోగా దాని పక్కన స్థలాన్ని శ్రీ హావిశ హాస్పిటల్ యజమాని అయిన పార నాగేశ్వరరావు కొంత భాగాన్ని ఆక్రమించి, ప్రహరీ గోడ కట్టి గేటు నిర్మించినారు. కావున మా యందు దయ ఉంచి అట్టి నిర్మాణాన్ని తొలగించి యధావిధిగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ను నిర్మించాల్సిందిగా తమను కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు గుంతెటి వీరభద్రయ్య, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ పెరుగు వెంకటరమణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జిల్లా నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ బీసీ అధ్యక్షులు కనక బండి రవీందర్, స్థానిక మాల మహానాడు నాయకులు ఫిరంగి రాములు,సవ్వడి వాసు,దర్గయ్య, శ్రీధర్, వెంకటేశ్వర్లు, కొర్లపాటి శ్రీను తో పాటు కార్పొరేటర్ శ్రీమతి విజయ నిర్మల ,శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకులాల్లో కేసీఆర్ కిట్‌ను

# కొనసాగించాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్**

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

గర్ల్స్ గురుకులాల్లో విద్యార్థులకు గతంలో అందించిన కేసీఆర్ కిట్ ను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల ఎస్ బీసీఈ కళాశాలలో ఉన్న గురుకుల పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పర్వీన్ మాట్లాడుతూ గురుకులంలో విద్యార్థినిలకు బాత్రూంలో సరిగా లేవని,వాటర్ సమస్య తీవ్రంగా ఉందని గుర్తించామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. శానిటరీ,నాప్కిన్స్ కోసం బడ్జెట్ కేటాయించాల న్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు లేవని,సొంత భవనాలు లేకపోవడం వలన బాత్రూంల సమస్య ఎక్కువగా ఉందని,ప్రతి గురుకులానికి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకురాళ్ళు రాగిణి, సుమలత, నవ్య, సరళ, షరీఫా తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల పక్షపాతి మంత్రి పువ్వాడ

- **బీఆర్ఎస్ ఆటో యూనియన్ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ కుమార్, కార్పొరేటర్ కమర్థపు మురళి, మంత్రి పీఏ కిరణ్**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వీడీఓస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ కమర్థపు మురళి గారు,మంత్రి గారి పీఏ కిరణ్ గారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటది అని అన్నారు. ఖమ్మంలో ప్రతి ఒక్క ఆటో కార్మికుడికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది మంత్రి అజయ్ గారు మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఆటో కార్మికుడికి హెల్త్ కార్డులు అందజేసిన ఘనత మంత్రి అజయ్ కుమార్ గారిది అని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి,మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి అండగా నిలవాలి అని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ టీయూ కార్మిక విభాగం అధ్యక్షులు యండి. పాషా,మున్సిపల్ కార్మిక విభాగం అధ్యక్షులు బుర్రి వినయ్,ఆటో యూనియన్ నగర కమిటీ సభ్యులు సెల్వ రాజు,గుప్త,మేష ఆంజనేయులు , జానీ,మహేష్,రామకృష్ణ,సలీం, నాయుడు,ముల్లర్ ,రెడ్డి, ఖమ్మం నగరంలోని 56 ఆటో అడ్డాల అధ్యక్షులు,కార్యదర్శులు మరియు ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## స్వదేశీ హ్యాండీ క్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో చేనేత హస్తకళల ప్రదర్శన



వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల దోరే పల్లి ఫంక్షన్ హాల్లో స్వదేశీ హ్యాండీ క్రాఫ్ట్ సొసైటీ వారి చేనేత, హస్తకళల ప్రదర్శన, విక్రయాల స్టాలు నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత హస్త కళల వారికి ఎంతో చేయూతనిచ్చి ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఈనెల 26 నుంచి జూలై 16 వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రదర్శనలో పోచం పల్లి, నారాయణపేట, గద్వాల్, వెంకటగిరి చీరలు, మంగళగిరి, గుంటూరు చీరలు, సిల్క్, కాటన్ చీరలు, చందేరి పాటూరు చీరలు, కాటన్ ప్రింటెడ్ చీరలు, చేనేత దుప్పట్లు, హస్తకళ వస్తువులు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు లభిస్తాయని నిర్వాహకులు చిరంజీవి మరియు రాంబాబు తెలిపారు. కావున పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



### రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్

# క్విజ్ పోటీల్లో పాల్గొనండి

ఖమ్మం రూరల్ కెరటం న్యూస్: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేలుకొల్పే దిశగా జూలై 1న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ కాంపిటీషన్లో పాల్గొని విజయవంతం చేయాలని రామిరెడ్డి చరణ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దతండ సెంటర్లో సోమవారం యువతి యువకులకు పాల్గొనే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం వారి చేత ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్టు తెలిపారు ఈ యూత్ ఆన్లైన్ గెలుపొందిన వారికి నియోజకవర్గ వారీగా బహుమతులు అందజేస్తారని తెలిపారు అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆన్లైన్లో కొనసాగుతుందని వివరించారు. జనరల్ నాలెడ్జ్ మెరుగుపరుచుకునేలా చేయడం సాంప్రదాయ విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలోచింపజేయడం భారత చరిత్ర తెలంగాణ చరిత్ర తెలంగాణ ఉద్యమ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించడం కోసం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబోలు శ్రీను కందుకూరి వెంకటనారాయణ బానోత్ కిషోర్ బానోతు హరినాథ్ బానోత్ దివ్య నాయక్ సునీల్ నరేందర్ హరిప్రసాద్ రమేష్ నాయక్ సంతోష్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## వరప్రదాత షిర్డీ సాయి మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం

**41000 తమలపాకులతో బాబా వారికి అలంకరణ**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డీ సాయి మందిరం వార్షి కోత్సవం గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా శ్రీ సాయినాధునికి నాగవల్లీ దళములతో (41000 తమలపాకులతో) “అర్చన” తదుపరి కనమర్ల పూడి శ్రీనివాసరావు బృందం వారిచే “హనుమాన్ చాలీసా పారాయణము” మన్యుపాశుపత హోమము” ( అస్త్ర శస్త్ర నివారణార్థం ) సాయి హారతులు , నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, అర్వపల్లి నిరంజన్, వెంకట జగన్మోహన్ రావులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ రాజ్యం తెస్తున్న భట్టికి ఘన స్వాగతం పలకాలి

వనం నాగయ్య, కెరటం న్యూస్

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూఈనెల 29న ఖమ్మం జిల్లా లో అడుగు పెడుతున్న  భట్టివిక్రమార్క కి ఘన స్వాగతం పలకాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ సిఎల్పీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క గురువారంనాడు సొంత జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంకు సాయంత్రం నాలుగు గంటలకు ప్రవేశిస్తారని కావున జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలకాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆయన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టాడని పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడుతున్నారో స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకుంటున్నాడని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తన పాదయాత్ర ద్వారా ఇందిరమ్మ రాజ్యం తెచ్చినట్టు బట్టి కూడా ఈసారి తన పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాడని ప్రజలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమి మేలు జరుగుతుందో వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాడని అన్నారు.

భట్టి పాదయాత్ర తర్వాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీలో అందరినీ ఒక తాటిపై తీసుకువచ్చిన ఘనత కూడా భట్టిదేనని అన్నారు ముగింపు సభను జయప్రదం చేయండి.  జూలై 2న  ఖమ్మంలో జరిగే పీపుల్స్ మార్చ్ ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని దీని ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అని చాటి చెప్పాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు కొంతమంది ముఖ్యమంత్రులు కూడా హాజరవుతున్నారని ఈ ముగింపు సభలో జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో వస్తున్నారని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, ఓబీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటి శేఖర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,రూరల్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు ఐతగాని అంజయ్య, యస్.సి.సెల్ నాయకులు సూరేపల్లి రవి,సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,యాతాకుల శ్రీనాథ్,పగిడిమర్రి అజయ్,మార్తి కోటి,చల్లగుండ్ల భద్రయ్య,రాంబాబు,పెద్దపాక ముత్తయ్య,వంగూరి బాలాజీ, ధరావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

**నేలకొండపల్లి:** మండలంలోని మోటాపురం, సదాశివపురం గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఆర్ఐ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.







# వైరా మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్

వనం నాగయ్య, కెరటం న్యూస్

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో మంగళ వారం సాయంత్రం వైరా మాజీ శాసనసభ్యులు బా నోత్ మదన్ లాల్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన మదన్ లాల్ ఆప్యాయతగా పలకరిస్తూ కెసిఆర్ సంక్షేమ పథ కాల గురించి ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ సాధం రామారావు ను మర్యాదపూర్వకంగా అయన నివాసం నందు గ్రామస్తులతో కలిసి పాలు విషయాలపై చర్చించారు. అనంతరం దూళిపాళ్ల నాగేశ్వరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని. ప్రతి పథకం ప్రజల అభివృద్ధి కోసమే ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా తెలంగాణ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, మదర్ సాహెబ్, మేడూరి రామారావు ,ధరంపూరి శ్రీనివాసరావు ,మాదినేని దుర్గాప్రసాద్, కొత్త వెంకటేశ్వరావు ,మెండెం కృష్ణంరాజు, రామకృష్ణ ,గుజ్జర్లపూడి దేవరాజ్, నల్లబోలు వెంకటరెడ్డి,యంద్రతి గోపాలరావు ,ఆదూరి ప్రేమ్ కుమార్ ,బత్తుల వెంకటేష్, నల్లమోతు లక్ష్మీనారాయణ, సాధం సాయి పలువురు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

# క్రమశిక్షణాయుత పని విధానానికి నిదర్శనం ప్రసాద్



■ **సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యాలయ అకౌంటెంట్ వీడ్కోలు సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**

**ఖమ్మం:** క్రమశిక్షణాయుత పని విధానంతో ప్రసాద్ గారు ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. పార్టీ కార్యాలయ అకౌంటెంట్గా 15 ఏళ్ల పాటు సమర్ధవంతంగా పనిచేశారని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం లోని సుందరయ్య భవనంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన ప్రసాద్ రావు వీడ్కోలు సమావేశంలో పోతినేని మాట్లాడారు. ఆదర్శ పని పద్ధతులతో పార్టీ ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దారని చెప్పారు. ప్రజా ఉద్యమాల నిర్మాణంలో పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న సందర్భం లోనూ ప్రసాద్ ఆర్థికపరమైన ఆటుపోట్లు ఎదురుకాకుండా అకౌంట్స్ను సమర్ధవం తంగా నిర్వహించారని చెప్పారు. 2008 లో పార్టీ కార్యాలయం ప్రారంభిం చినప్పుడు అప్పటివరకు అకౌంటెంట్గా ఉన్న నాయకుడు వైదొలగడంతో ఆ బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనే ప్రశ్న ఉత్పన్నమైందన్నారు. అటువంటి సమయంలో నాయకుల సూచన మేరకు ప్రసాద్రావుకు బాధ్యతలు అప్పగించా మని, అప్పటికి ఆయనకు అకౌంటెంట్గా ఎలాంటి అనుభవం లేనప్పటికీ ఎంతో ఉన్నతంగా విధుల్ని నిర్వహించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి పార్టీ మహాసభ 2012లో ఖమ్మంలో నిర్వహించినప్పుడు గానీ, ముదిగొండ భూపోరాట అమరుల కుటుంబాల కోసం నిధులు సమీకరించినప్పుడు గానీ, 10 టీవీ షేర్ హోల్డర్లకు డబ్బులు ఇచ్చినప్పుడు కానీ... అనేక పర్యాయాలుగా జరిగిన ఎన్నికలప్పుడు, బోడెపూడి విజ్ఞాన కేంద్రం నిర్వహణ, కరోనా సమయంలోనూ పార్టీ ఆర్థిక వ్యవహారాలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రసాదరావు సమర్ధవంతంగా విధులు నిర్వహిం చారని తెలిపారు. అందుకే సన్మానాలు సత్కారాలకు కమ్యూనిస్టు పార్టీలు ప్రాధాన్యత ఇవ్వనప్పటికీ ప్రసాద్ లాంటి వ్యక్తిని సత్కరించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసాద్ రావు– రమాదేవి దంపతులు శేష జీవితాన్ని ఆనందమయంగా గడపాలని ఆకాంక్షిం చారు. ఈ సమావేశంలో బీవీకే బాధ్యులు వై. శ్రీనివాసరావు, ఎం.సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, శివన్నారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

